# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

తేది : 23-01-2026 సమయం : 1.20 గంటలు

## ముఖ్యాంశాలు

1. **ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చంద్రబాబు అధ్యక్షతన కొనసాగుతున్న రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం**
2. **స్వదేశీ విధానాలకు కేంద్ర ప్రభుత్వం ప్రాధ్యాన్యమిస్తుందని పేర్కొన్న కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి**
3. **చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా ఉభయగోదావరి, కృష్ణాజిల్లాలకు నీరందిస్తామన్న జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**
4. **రక్షణ రంగానికి కూడా అంతరిక్ష పరిశోధనలు ఎంతో కీలకమని వెల్లడించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జి.సతీష్ రెడ్డి**

----------------------

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంకొనసాగుతోంది. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఈ రోజు

జరుగుతున్న ఈ సమావేశంలో వార్షిక రుణ ప్రణాళిక అమలు, వ్యవసాయ రుణాలపై సమీక్ష సహా వివిధ అంశాలపై ముఖ్యమంత్రి  వివిధ బ్యాంకులకు చెందిన ప్రతినిధులు, అధికారులతో చర్చిస్తున్నారు. అమరావతిని ఆర్థిక కేంద్రంగా చేసేలా సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ అంశంపైనా చర్చించనున్నారు. టిడ్కో రుణాలు, స్వయం సహాయక  సంఘాల రుణాలు, కేంద్ర పథకాలకు బ్యాంకుల సహకారం, అంకుర సంస్థల  సహకారం వంటి అంశాలపై ముఖ్యమంత్రి  సమీక్ష నిర్వహిస్తారని అధికారులు తెలిపారు.

-----------------------

స్వదేశీ విధానాలకు కేంద్ర ప్రభుత్వం ప్రాధ్యాన్యమిస్తుందని కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానంలో నిర్వహించిన "60 వసంతాల ఏకాత్మ మానవ దర్శన్ పునఃస్మరణ"  సదస్సులో ఆయన ఈ రోజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పాల్గొన్నారు. భారతీయ మూలాలు, ఆలోచనలకు అనుగుణంగా ఏకాత్మ మానవతా వాదం ఉంటుందని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి పేర్కొ

వాయిస్  35 సెకన్లు

-----------------------

చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి ఉభయగోదావరి, కృష్ణాజిల్లాలకు నీరందిస్తామని రాష్ట్రా జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఎత్తిపోతల పథకానికి సంబంధించి విజయవాడ క్యాంపు కార్యాలయంలో మంత్రి నిన్న సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తయితే పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాల మెట్టప్రాంతాలకు సాగు, తాగు నీరు సమస్య తీరుతుందన్నారు. వరదల సమయంలో 90 రోజుల పాటు 53.50 టిఎంసిల నీటిని ఎత్తిపోసేలా ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేసినట్లు మంత్రి వివరించారు.

-----------------------

పూర్వోదయ పథకం ద్వారా విజయనగరం జిల్లాలోని నీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలోని నీటి ప్రాజెక్టులు, సాగునీటి వనరులపై విజయనగరం కలెక్టర్ కార్యాలయంలో నిన్న సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పూర్వదయ పథకం ద్వారా ఒక వెయి 3 వందల కోట్ల రూపాయలతో తోటపల్లి, తారకరామా ప్రాజెక్టుల పనులు, గజపతినగరం బ్రాంచ్ కెనాల్, గాడిగెడ్డ - చంపావతి అనుసంధాన పనులను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తామని, నిర్మాణ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

-----------------------

దేశానికి కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధిలో జాప్యానికి కారణమయ్యే సమస్యలను పరిష్కరించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న Pro-Active Governance and Timely Implementation- ప్రగతి సమావేశాలు దోహదపడ్డాయి. ఇందులో రాష్ట్రానికి సంబంధించిన మంగళగిరిలో ఏర్పాటైన ఎయిమ్స్ ప్రాజెక్టు కూడా ఉంది. దేశంలో ఉన్నత స్థాయి వైద్య సేవలను ప్రజలకు

అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ - ఎయిమ్స్ సంస్థలను ఏర్పాటు చేస్తోంది. ఈ  క్రమంలో  రాష్ట్రంలోని గుంటూరుజిల్లా మంగళగిరిలో ఏర్పాటైన ఎయిమ్స్ ఆరోగ్య మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కీలకంగా నిలిచింది. ఎయిమ్స్  ప్రాజెక్ట్ నిర్మాణ దశలో  అనేక సవాళ్లు ఎదుర్కొంది.  ఈ నేపథ్యంలో, 25 ఏప్రిల్ 2018న  ప్రధానమంత్రి నరేంద్ర మోదీ  ప్రగతి విధానంలో ఎయిమ్స్ మంగళగిరి ప్రాజెక్ట్ ను సమీక్షించారు. ఈ సమావేశంలో, ప్రాజెక్ట్ ను వేగంగా పూర్తి చేయడానికి స్పష్టమైన, కాలపరిమితితో కూడిన ఆదేశాలు జారీ చేశారు. దీంతో 2015 అక్టోబర్ 07 న ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ మొత్తం 1618.23 కోట్ల రూపాయల వ్యయంతో, 183.11 ఎకరాల విస్తీర్ణంలో  ఏర్పాటైంది. ఈ విధంగా దేశ ప్రజారోగ్య వ్యవస్థలో ఒక కీలకమైన ఆరోగ్య రంగానికి ప్రగతి సమావేశం దోహదపడింది.

-----------------------

రక్షణ రంగానికి కూడా అంతరిక్ష పరిశోధనలు ఎంతో కీలకమని  డీఆర్డీవో మాజీ ఛైర్మన్, అంతరిక్ష సాంకేతిక రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జి. సతీష్ రెడ్డి తెలిపారు. గుంటూరు జిల్లా వడ్లమూడిలోని ప్రయివేటు విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న "ఆంధ్రప్రదేశ్  స్పేస్ టెక్ సమ్మిట్ " కార్యక్రమంలో ఆయన ఈ రోజు పాల్గొన్నారు.  'వికసిత్ భారత్ 2047 కోసం అంతరిక్ష సాంకేతికను  వినియోగం' అంశంపై సతీష్ రెడ్డి మాట్లాడుతూ, యుద్ధ సమయాలు, వాతావరణ పరిస్థితుల్లో అంతరిక్ష సాంకేతికత చాలా ముఖ్యమైనదని చెప్పారు. విద్యార్థులకు పరిశోధన, ఇంజినీరింగ్, డేటా విశ్లేషణ, సాఫ్ట్‌వేర్, ఉపగ్రహాల తయారీ, ప్రయోగ సాంకేతికత వంటి విభాగాల్లో  విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

-----------------------

వసంత  పంచమి సందర్భంగా విజయవాడ  ఇంద్రకీలాద్రిపై శ్రీకనకదుర్గమ్మవారు ఈ రోజు సరస్వతీదేవిగా  దర్శనమిస్తున్నారు. సరస్వతీదేవి అలకారంలో ఉన్న  అమ్మవారికి ప్రత్యేక  పూజలు నిర్వహించారు. ఈ  సందర్భంగా విద్యార్థులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుంటున్నారు.  వసంత పంచమిని పురస్కరించుకొని విద్యార్థులకు విధ్య పకరణాలు  ఉచితంగా అందజేస్తున్నామని, భక్తుల రద్దీకి తగ్గట్టుగా ఏర్పాట్లు చేశామని ఆలయ కార్యనిర్వహణాధికారి శీనా నాయక్  తెలియజేస్తూ

వాయిస్  33 సెకన్లు

-----------------------

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 16వ తేదీ నుండి 31 వరకు 15 రోజుల పాటు దేశవ్యాప్తంగా "స్వచ్ఛత పక్షోత్సవాలు"- స్వచ్ఛతా పక్వాడాను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ రహిత వాతావరణంపై అవగాహన కలిగించడం, సమాజ భాగస్వామ్యం పెంచడం, మొక్కల సంరక్షణ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, ప్రజలు పారిశుద్ధ్య నిర్వహణ , శ్రమదాన కార్యక్రమాలను చేపడుతున్నారు.

-----------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే “మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 130వ సంచిక ఈనెల 25వ

తేదీ ఆదివారం ప్రసారమవుతుంది. “మన్ కీ బాత్” కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 నెంబర్కు ఈ రోజు సాయంకాలం వరకు పంపవచ్చు.

-----------------------

దూరదర్శన్  విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగానికి  ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలలో వార్తల సేకరణకు  జిల్లా ప్రతినిధులు -స్ట్రింగర్ల ఎంపానెల్మెంట్కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని విజయవాడ ధూరదర్శన్ ప్రాంతీయ  వార్తావిభాగాధిపతి షఫీ మహమ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపానెల్మెంట్ ద్వారా జిల్లా స్థాయిలో వార్తలు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి దూరదర్శన్ న్యూస్కు అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.  దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ ఫిబ్రవరి 20, 2026 సాయంత్రం 5 గంటలు గా నిర్ణయించినట్లు తెలిపారు.  ఇందుకు  సంబంధించిన పూర్తి వివరాలు, అర్హతలు, దరఖాస్తు విధానం వంటి సమాచారం కోసం prasarbharati.gov.in  వెబ్ సైట్ లో చూడవచ్చని  తెలిపారు.

-----------------------

తీర ప్రాంత పరిరక్షణకు పోలీస్, తీరప్రాంత, కోస్ట్ గార్డ్, నావికాదళాలు  సంయుక్తంగా పనిచేసేలా సముద్ర  ప్రాంతాల్లో  రక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఉత్తర తీర భద్రత-విశాఖపట్నం ఐజీ గోపీనాథ్ జెట్టీ అన్నారు. గణతంత్ర దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా  కాకినాడ తీర ప్రాంతానికి ఆనుకుని ఉన్న హోప్ ఐలాండ్లో నిర్వహించిన  జెండా వందనం కార్యక్రమంలో గోపీనాథ్ జెట్టీ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.